
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 44 | గురువారం 5 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మంత్రులు సవిత, సంధ్యారాణి

హాజరుకానున్న సీఎం చంద్రబాబు

మహిళల ఉపాధి కల్పనే లక్ష్యం 36 ఎంవోయూలు

డ్వాక్రా సంఘాలకు చెక్ ల పంపిణీ

మహిళా లబ్ధిదారులకు వాహనాల అందజేత



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రులు ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకల సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా 36 ఎంవోయూలు చేసుకోనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, చేనేత, జౌళి శాఖ, సీఆర్డీయే, గుంటూరు జిల్లా అధికారులతో మంత్రులు సవిత, - మిగతా3లో




## శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

- సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
- యుద్ధాలకు ముగింపు పలకాలి
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

### జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో

# దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

- జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం: అసెంబ్లీలో చంద్రబాబు
- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అసెంబ్లీ వేదికగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ప్రకటనపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా ప్రసంగించారు. ఒకప్పుడు జనాభా నియంత్రణే పరమావధిగా భావించిన తాము, నేడు జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్ మెంట్) వైపు ఎందుకు అడుగులు వేయాల్సి వచ్చిందో సవివరంగా తెలియజేశారు. - మిగతా3లో

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

- కుటుంబ నియంత్రణ నుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ వైపు ఏపీ అడుగులు
- 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం వృద్ధులే ఉండే ప్రమాదం
- పిల్లలు లేని వారికి ఐవీఎఫ్ ద్వారా ప్రభుత్వమే సాయం

## బీహార్‌లో బీజేపీకా బాస్?

బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం

రాజ్యసభకు నితీష్.. లః బీహార్ సీఎం రేసులో ఇద్దరు?

బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చు

సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు





## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్

- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నీతీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

### రీ లొకేషన్ కోసం

# ప్రత్యేక పాలసీ

- 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'
- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు. ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో - మిగతా3లో


## సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్, బ్రాహ్మణి దంపతులు

అంకుశం ప్రతినిధి అమరావతి మార్చి 5

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు హాజరయ్యారు. ఈ ఉదయం ముంబయి చేరుకున్న మంత్రి లోకేష్ దంపతులు అక్కడ సెయింట్ రెజిస్ హోటల్ లో జరిగిన సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. సచిన్ టెండూల్కర్ కుటుంబం మంత్రి లోకేష్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తరలివచ్చారు.







## ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

- అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు సిద్ధమన్న రష్యా రాయబారి

## భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

- ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారు
- భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- అయినా మోదీ మౌనమే వహిస్తారా? : రాహుల్ గాంధీ





## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి భారత్ సంతాపం

- ఐదు రోజుల క్రితం ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడిలో ఖమేనీ మృతి
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి విదేశాంగ కార్యదర్శి

## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

ఒకట్రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో లొంగిపోనున్న సాయుధ మావోయిస్టులు

రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం

100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం



# కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగినట్లు నివేదికలన్నీ చెబుతున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళన మధ్యే కల్తీ నెయ్యిపై శాసనమండలిలో మంత్రి ప్రకటన చేశారు. అనంతరం చర్చ ముగిసినట్లు ప్రకటించిన ఛైర్మన్ సభను రేపటికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై శాసనమండలిలో వాడీవేడీ చర్చ తర్వాత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన చేశారు. హిందూ మత విధ్వంసమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలన సాగిందని మంత్రి ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీకి పాల్పడిన నాటి పాలకులు ఆ విషయాలను బయటపెట్టే నివేదికలను తొక్కిపెట్టారని ఆరోపించారు. సీబీఐ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ కల్తీ విషయాన్ని నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారు ఐదేళ్లు చేసిన పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైనా ఆ పార్టీ తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తిరుమల పవిత్రతను దెబ్బతీసింది జగనే**

మండలి ఛైర్మన్?ను అవమానిస్తున్నారంటూ సభలో వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనకు దిగారు. ఈ సందర్భంలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తాను క్రిష్టినన్ కాదు హిందువుని అంగీకరించినందుకు మండలి ఛైర్మన్?పై సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఛైర్మన్?ను అవమన పరిచేలా విపరీతంగా ట్రోలింగ్ చేస్తూ కించపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై ప్రచారంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ఛైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు వైఎస్ జగన్ నూటికి వెయ్యి శాతం క్రిష్టియన్ అని తాను మాట్లాడి 24 గంటలైనా ఇంకా ఎందుకు క్రిష్టియన్ కాదని చెప్పలేదని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసింది వైఎస్ జగనే అని ధ్వజమెత్తారు. వాస్తవాలు హిందూ సమాజానికి తెలుస్తాయని సంబంధం లేని అంశాలపై సభలో గొడవ చేస్తున్నారని దుయ్యబట్టారు. 2 బిల్లులకు మండలి ఆమోదం: కళంకిత ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ బోర్డు ఛైర్మన్?ను తొలగించాలని శాసన మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. సభ ప్రారంభం కాగానే ఈ అంశంపై చర్చించాలని వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, భరత్ వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆ వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ తిరస్కరించారు. శాసనసభలో ఆమోదం పొందిన 2 బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు 2026కు మండలి ఆమోదించింది. ఏపీ జన విశ్వాస్ సవరణ బిల్లు 2026కు మండలి ఆమోద ముద్ర వేసింది.

# రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్?ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్?లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.? వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుంద న్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? చెప్పారు.

# ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు



సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.


ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఆపరేషన్ కగార్ ఉధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరపున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

# తమిళనాడుపై రోజా ఫోకస్



**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

## జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) ప్రమాదకర స్థాయిలో 1.5కి పడిపోయిందని సీఎం గణాంకాలతో సహా వివరించారు. ఇదే ధోరణి కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో నెగెటివ్ గ్రోత్ నమోదవుతుందని, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే జనాభా నిర్వహణ విధానాన్ని తెరపైకి తెచ్చామన్నారు. గతంలో మాల్తూషియన్ థియరీ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగితే ప్రకృతి వైపరీత్యాలు, కరవు కాటకాలు వస్తాయనే భయం ఉండేదని, అందుకే ఆనాడు కఠినమైన జనాభా నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. 96-97 ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 'బ్రేక్ సైలెన్స్' అంటూ ప్రచారాలు నిర్వహించామని, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక విప్లవం, కుటుంబ నియంత్రణ చర్యలతో సామాజికంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అయితే, నాడు తీసుకున్న ఆ చర్యల ఫలితంగా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని, ప్రస్తుతం జనాభా తగ్గుదల అనేది కొత్త సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే.. ముగ్గురు ముద్దు" అనే కొత్త నినాదాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. చైనా కేవలం ఒక్క సంతానం విధానంతో ఇప్పుడు వృద్ధాప్య జనాభాతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని ఉదహరించారు. ఈ క్రమంలోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు ఉండేలా, మైక్రో ఫ్యామిలీస్ స్థానంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులపైనా సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బాల్య వివాహాలు సమస్యగా ఉండేవని, ఇప్పుడు ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. యాంత్రిక జీవనం వల్ల మానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదలు, గిరిజనుల్లో జననాల రేటు బాగానే ఉన్నా, ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాల్లో (ఏపీఎల్) పిల్లలను కనడం తగ్గిపోయిందని విశ్లేషించారు. ప్రపంచంలో మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారతదేశని, ఎన్డీయే హయాంలోనే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని గుర్తు చేశారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి ఆర్థికంగా ఆదుకున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దూరదృష్టితో ఈ పాపులేషన్ పాలసీని తీసుకువస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతి శక్తిమంతంగా నిలవాలంటే ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాబోయే 30-40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద సృష్టి జరగాలంటే ఇప్పుడే సరైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ పాలసీపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి, అవసరమైన మార్పులతో పకడ్బందీగా అమలు చేస్తామని, ఈ చారిత్రక సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత కీలకమైన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శాసనసభలో కీలక ప్రకటన చేశారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఫ్యామిలీ ప్లానింగ్' విధానం నుంచి ఇకపై 'పాపులేషన్ కేర్' వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిద్ధం చేసిన ముసాయిదా పాలసీని సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జననాల రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) ఆందోళనకరంగా పడిపోతోందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు. 1993లో 3.0గా ఉన్న ఫెర్టిలిటీ రేటు ప్రస్తుతం 1.5కు పడిపోయిందని తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులే ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తున్నాయన్నారు. జననాల రేటు ఇలాగే వేగంగా తగ్గిపోతే భవిష్యత్తులో పనిచేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉన్నవారికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కదేమో అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు జోక్యం చేసుకోకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే 2047 నాటికి మన జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం 'ఐదు అంచెల లైఫ్ సైకిల్' విధానాన్ని తెరపైకి తెచ్చినట్లు వెల్లడించారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని అనే ఐదు పిల్లర్ల ద్వారా మహిళ గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగా ఉందని, దీనిని 59 శాతానికి పెంచగలిగితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతానికి చేరుతుందని అంచనా వేశారు. సంతానోత్పత్తి సమస్యలతో బాధపడే దంపతులను ఆదుకునేందుకు 'మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) పద్ధతిలో తక్కువ ఖర్చుతో లేదా సబ్సిడీపై ఐవీఎఫ్ సేవలు అందించే ఆలోచనలో ఉన్నామన్నారు. అలాగే అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తీసుకురావడం ఈ పాలసీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ముసాయిదా పాలసీని ప్రజల ముందు ఉంచుతున్నామని, దీనిపై రాబోయే నెల రోజుల పాటు విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే దీనికి తుది రూపం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-మొదటిపేజీ తరువాయి



సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ వేడుకలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మేలు కలిగేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దే క్రమంలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం సమక్షంలో 36 ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలతో ల్యాప్ టాప్ బ్యాగులు, క్యారీ బ్యాగులు, రెడీ మేడ్ దుస్తుల తయారీకి శిక్షణివ్వడదానికి సెర్ప్ తో ఆప్కో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. సీఎం చేతుల మీదుగా నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్లను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఎమ్మిగనూరు (కర్నూలు), చీరాల(బాపట్ల), రాజాం(విజయనగరం), పొందూరు(శ్రీకాకుళం)లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళా దినోత్స వేడుకల సందర్భంగా 23 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డ్వాకా మహిళా సంఘాలకు రుణాలఅందజేయనున్నామన్నారు. మిల్లెట్ కార్ట్ లు 2, ఎగ్ కార్ట్ లు 5, రైతు బజారు వ్యాన్ 1, బొలెరో వాహనాలు రెండు, ఆటోలు 5, ట్రాక్టర్లు 5, ర్యాపిడో ద్విచక్ర వాహనాలు 5 మహిళ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబునాయుడు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు, ఫ్రీ బస్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖా రాణి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, గుంటూరు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి: ఎంపీ కేశినేని శివనాథ్






– గురునానక్ కాలనీలో కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 5:** కనకదుర్గా భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని శ్రీ రామ మందిర్ సభా ఆలయ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) ముందుగా కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కు రామ్ మందిర్ సభ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఎంపీకి స్వాగతం పలికిన వారిలో శ్రీ రామ్ మందిర్ సభా కమిటీ సభ్యులు గోపాల్ శర్మ, సునీల్ చడ్డా, ఎస్ ఎన్ కుమార్ , సుభాష్ చంద్ర గుప్తా తదితరులు ఉన్నారు.

# ఘనంగా గుత్తా జోష్ణ, వీరేష్ ల పెళ్లిసందడి

## ప్రముఖుల హాజరు – కిటకిటలాడిన కళ్యాణవేదిక





**అంకుశం న్యూస్ ధర్మవరంమార్చి 5 :** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం లోని సానేవారిపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు గుత్తా సూర్యనారాయణ, శ్యామలమ్మ దంపతుల కుమార్తె జోష్ణ వివాహం గురువారం ఘనంగా జరిగింది. ఉరవకొండ సమీపంలోని లత్తవరం గ్రామానికి చెందిన వరుడు వీరేష్ కు కళ్యాణవేదిక వద్ద అపూర్వస్వాగతం లభించింది. వధూవరులిద్దరూ బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఐదురోజులపాటు అంగరంగ వైభవంగా సాగిన పెళ్లివేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముదిగుబ్బ వద్ద సంకేపల్లి క్రాస్ లోని ఆర్.ఎస్.ఏ. కళ్యాణమండపంలో బుధవారం రాత్రి పెళ్లి విందు వైభవంగా సాగింది. గురువారం ఉదయం 10:00 గంటలకు మాంగళ్యధారణకు భారీగా బంధుమిత్రులు తరలివచ్చారు. నూతన వధూవరులను వందలాదిమంది అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. నిర్వహణ ఏర్పాట్లను తెలుగు యువత జిల్లా నాయకుడు గుత్తా కార్తీక్ నాయుడు, కాంట్రాక్టర్ జొన్నగడ్డల రంగయ్య, రామకృష్ణ, ప్రసాద్, తదితరులు స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారి చల్లా రామాంజనేయులు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఎన్. నరసయ్య, దక్షిణ మధ్య రైల్వే కమర్షియల్ విభాగం అధికారి గుత్తా సోమశేఖర్ నాయుడు, దక్షిణ నైరుతి రైల్వే అధికారి వేలూరు నారాయణప్ప, కేంద్ర ప్రభుత్వ పిఎఫ్ శాఖ అధికారి హంజే నాయక్, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్, వివిధ మండలాల టిడిపి నాయకులు తుమ్మల మనోహర్, పత్తిరెడ్డి, కాకర్ల సురేంద్ర నాయుడు, గుత్తా కేశప్ప, లత్తవరం శ్రీనివాస్, బిజెపి నాయకులు సోమల ప్రకాష్ నాయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, సీనియర్ కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, తిరుపతి జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రజా కళావేదిక ఛైర్మన్, కవి అరవ జయపాల్, హైకోర్టు న్యాయవాది, బిసిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్, రాయలసీమ బిసి సంఘం అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు, వైకుంఠం రమణ, కోడెకండ్ల శంకర్, సీనియర్ ఉపాధ్యాయులు అమ్మినేని శ్రీరాములు, గుత్తా శంకరనారాయణ, నాగభూషణం, భారతి బాలాజీ, హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో చలివేంద్రం ప్రారంభం !



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 5:** ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యంగా చల్లని తాగునీరు అందించడం గొప్ప సేవ అని బీజేపీ కార్యాలయం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు .రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో ఆయన పిలుపు మేరకు ధర్మవరం పట్టణంలో సేవా కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం ధర్మవరం బీజేపీ నాయకులు వడ్డే శ్రీనివాసులు, బోయ నరసింహులు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. వారి ఆహ్వానం మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం అక్కడికి వచ్చిన ప్రయాణికులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, మరియు స్థానిక ప్రజలకు స్వయంగా చల్లని తాగునీటిని అందించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడం ఒక గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. వేసవి కాలంలో దాహార్తిని నివారించడం మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన వడ్డే శ్రీనివాసులు, బోయ నరసింహులను హరీష్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ చలివేంద్రం ద్వారా రోజంతా ప్రజలకు చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా బీజేపీ తరఫున ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టపర్తికలెక్టరేట్‌లో డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్






**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 5:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోని కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ ఈరోజు (మార్చి 5, 2026) ప్రారంభించారు.వేదమంత్రాల ఉచ్చారణ మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా ఈ డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు .కలెక్టరేట్‌లో పనిచేసే సిబ్బంది మరియు మండలాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చే సిబ్బంది సౌకర్యార్థం దీనిని ఏర్పాటు చేశారు.సిబ్బంది అందరూ ఈ భోజన శాలను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరంగా ఉండాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకాంక్షించారు.డైనింగ్ హాల్‌ను యెర్పాటు చేసినందుకు కలెక్టరేట్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (DRO)విజయసారధి , జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్సూర్యనారాయణ రెడ్డి , Gsws అధికారి సుధాకర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సక్సేనా, రి సర్వే ఎ డీ విజయ శాంతి, మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బీనీ పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



హైదరాబాద్ ఆసుపత్రిలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బి ని పరామర్శిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**అంకుశం న్యూస్ నంద్యాల్ మార్చి 5:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబాన తల్లి మోమిన్ అక్తర్ బి నీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పరమార్శించారు.

హైదరాబాద్ లోనీ సింధు హాస్పిటల్ లో ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బి కి మేజర్ సర్జరీ జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానతో కలిసి గురువారం ఆసుపత్రిలో ఆమెను పరామర్శించి, ఆసుపత్రి వైద్యులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి మోమిన్ అక్తర్ బి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీకి మోమిన్ ఉసెన్ సా, మోమిన్ జిలాని సుధీర్ఘంగా సర్పంచ్ లుగా పనిచేశారు. మహిళా రిజర్వేషన్ కావడంతో మాజీ సర్పంచ్ జిలాని భార్య మోమిన్ అక్తర్ బిని సర్పంచ్ గా పోటీ చేయించి గెలిపించారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ చరిత్రలో మోమిన్ కుటుంబం సుమారు 50 ఏళ్లు గ్రామ సర్పంచ్ గా పాలన చేయడం ఒక చరిత్ర. మేజర్ ఆపరేషన్ అనంతరం కోలుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేస్తూ అమ్మ ఆరోగ్యం బాగుంటుంది అని కూతురు మోమిన్ షబానాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మనో ధైర్యం చెప్పారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి!

మహిళా దినోత్సవం సందర్భంగా విద్యా విలువలు కాపాడాలి!



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 5:** ధర్మవరం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కళాశాలల మహిళా ప్రిన్సిపాల్స్ సమావేశం అయ్యారు. గురువారం నాడు ఒకరి నొకరు కృతజ్ఞతా పూర్వకంగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు అందరూ తమ తమ హక్కులను కాపాడుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి వై. ప్రశాంతి మాట్లాడుతూ మహిళా లోకం గర్వించేలా అన్ని రంగాలలో మహిళభ్యున్నతి సాధించాలని తెలిపారు. ఈ సమావేశం లో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 5:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని హిందూపురం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి (R&B) అతిథి గృహంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి. విశ్వనాథన్ గారిని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి కలెక్టర్ గారు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. సత్య సాయి జిల్లాలోని పలు అభివృద్ధి పనులు మరియు పరిపాలనాంశాల గురించి వారు చర్చించారు. కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం తరపున ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## రామతీర్థం గుట్టలో పచ్చదనం పెంపుపై టిటిడి ప్రత్యేక దృష్టి





**అంకుశం న్యూస్ కడప మార్చి 5:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం సమీపంలోని రామతీర్థం, లక్ష్మణతీర్థం గుట్టల్లో పచ్చదనం పెంచేందుకు టిటిడి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఒంటిమిట్ట ఆలయం పరిసర ప్రాంతాల్లో పచ్చదనం మరింత పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు టిటిడి అటవీ శాఖ వాతావరణంకు అనుకూలంగా దీర్ఘకాలికంగా చెట్లు పెరిగేలా ప్రణాళికలు రూపొందించింది. టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం గురువారం రామతీర్థం గుట్టను పరిశీలించి అటవీ శాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. రామతీర్థం, లక్ష్మణతీర్థం గుట్టలు కలిపి సుమారు 10 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ఈ ప్రాంతం ఎక్కువగా పెద్ద రాళ్లతో ఉండటంతో, రాళ్ల మధ్య కూడా పెరిగే జాతికి చెందిన మొక్కలను నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా రావి, మర్రి, తెల్లమద్ది, జీలుగు వంటి చెట్లను నాటారు. దశలవారీగా దాదాపు 3 వేల చెట్లను నాటేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధం చేసింది. రాళ్ల మధ్యలో కూడా ఈ చెట్లు బాగా పెరిగేలా ప్రారంభ దశలో ప్రత్యేకంగా సంరక్షణ చేపడుతున్నారు. ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటి ఒంటిమిట్ట పరిసర ప్రాంతాన్ని పచ్చదనంతో నింపేందుకు టిటిడి చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, టిటిడి అటవీ శాఖ అధికారి విజయకుమార్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెజవాడకనకదుర్గమ్మ ను దర్శించుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి





**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి :05:** రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని కోరుకున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు ప్రజలకు సుపరిపాలన అందించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం లో సంక్షేమం , అభివృద్ధినీ రాష్ట్రానికి రెండు కళ్లలా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు విజయవాడ కనకదుర్గమ్మను కోరుకున్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 5:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం జ్వాలా పురం గ్రామానికి చెందిన కీ. శే. శ్రీ మతి ఉమ్మడి పార్వతమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా భర్త ఉమ్మడి సీతారామి రెడ్డి సహకారం తో ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కుటుంబ సభ్యులు నారాయణ రెడ్డి పద్మావతి సాయి నాధ రెడ్డి ప్రభావతి, రమణా రెడ్డి పద్మజ తదితరులు పాల్గొని శ్రీ మతి ఉమ్మడి పార్వతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించారు

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి





- : జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్

**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 05 :** అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఠఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంగా లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (LRS–2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో జెసి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కందుకూరు, కునుతూరు లేఅవుట్ లలో పనులు వేగంగా చేపట్టాలన్నారు.ఠఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# అనంత అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- జిల్లా నేతల సమావేశంలో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్, మున్సిపాల్టీల అభివృద్ధి కి నిధులు ఇవ్వండి

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 5:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. బుధవారం అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు జేసి అస్మిత్ రెడ్డి, గుమ్మనురు జయరాం, బండారు శ్రావణి శ్రీలు కూడా పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న పనులకు సంబంధించి ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించారు. ఆ తర్వాత ఆయన్ని ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందులో నడిమివంక, మరువ వంకలకు ప్రొటెక్షన్ వాల్స్ కి సంబంధించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారీ వర్షాల సమయంలో ఈ వంకలు పొంగి పొరలి చాలా కాలనీలు నీట మునుగుతున్నాయని.. అందుకే వీటికి రక్షణ గోడలు నిర్మించాలన్నారు. ఇందుకు సంబంధించి జల వనరులశాఖ రూ.79.46కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. అలాగే నగరంలో మౌళిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు కోసం 2023సంవత్సవంలో రూ.25కోట్లు అంచనా పనులు చేపట్టారన్నారు. అప్పట్లో కేవలం రూ.6.165కోట్లు మంజూరు చేశారన్నారు. మిగిలిన రూ.18.84 కోట్లతో రోడ్లు, రక్షిత నీటి సరఫరా, వీధిలైట్లు,



టాయిలెట్ సౌకర్యాలు వంటి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వాటికి సంబంధించిన నిధులు కేటాయించాలని కోరారు. అలాగే నగర శివారులోని శిల్పారామాన్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన అక్కడ చాలా సమస్యలు నెలకొన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు. ఇక్కడ మరమ్మతులు, పరికరాల భర్తీ, పార్కులో అదనపు మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ.9.95కోట్లు కేటాయించాలని కోరారు. మరోవైపు అనంతపురం నియోజకవర్గానికి సంబంధించి కూడేరు మండలం ముద్దలాపురంలో 16ఎకరాల భూమి ఉందని.. అక్కడ సోలార్ పార్కు ఏర్పాటుకు రూ.16కోట్ల రూపాయులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అన్నింటికీ సంబంధించిన ప్రతిపాదన పత్రాలను కూడా సీఎంకు అందజేశారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీటికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# వారసత్వ సంపద పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత

- : రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు యం.స్వామినాయక్
- : నగరంలో విజయవంతంగా హెరిటేజ్ వాక్ & క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 05 :** అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వారి ఆదేశాలతో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రజల భాగస్వామ్యంతో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వ సంపదపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యము కాగా, ఈ వారసత్వ యాత్ర నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణం నుండి ప్రారంభమై పీస్ మెమోరియల్ హాల్, కోర్ట్ రోడ్డు వరకు సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు (టెక్నికల్) యం.స్వామినాయక్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉన్న ప్రఖ్యాత చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ భాగస్వామ్యంతోనే మన చారిత్రక కట్టడాలు, స్మారక చిహ్నాలను భవిష్యత్ తరాలకు సురక్షితంగా




అందించగలమని అన్నారు. హెరిటేజ్ వాక్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక నిత్యం పాత్ర పోషిస్తాయని, ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నిరంతరాయంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.ఠఅనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర"లో భాగంగా పీస్ మెమోరియల్ హాల్ ప్రాంగణంలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, నాగభూషణము (చరిత్ర అధ్యాపకులు), సుగప్ప (పొలిటికల్ సైన్స్), ఇంటాక్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మరియు రియాజ్, పద్మజారెడ్డి (లేడీస్ క్లబ్ సెక్రెటరీ), జయంతి (ఇన్నర్ వీల్), ఎపిఎస్సిడబ్ల్యుఏ స్టేట్ సెక్రెటరీ శ్రీనివాసులు, అగ్రో సాఫ్ట్ వేర్ సొల్యుషన్స్ సంస్థ అధిపతి ఆంజనేయులు, పురావస్తు శాఖ సిబ్బంది మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద భాగస్వాములుగా పాల్గొని కార్యక్రమ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహభరితంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు.ఠఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్మారక చిహ్న పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పర్యావరణ పరిరక్షణ మరియు వారసత్వ కట్టడాల పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలియజేయడం విశేషమని సహాయ సంచాలకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలందరూ స్వచ్ఛందంగా వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొని సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## టౌన్ టాపర్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల




**పోరుమామిళ్ల, మార్చి 05 (అంకుశం పత్రిక):** యోగి వేమన యూనివర్సిటీ నిర్వహించిన థర్డ్, ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల కీర్తిని ఇనుమడింపచేశారు. కళాశాలకు చెందిన సాయి ప్రీతి 9.7 ఎస్ జి పి ఎ సాధించి టౌన్ టాపర్ గా నిలిచింది. అలాగే బీఎస్సీ మ్యాథ్స్ 100%, బి ఎస్ సి బోటనీ హానర్స్ 100%, బీఎస్సీ బోటనీ హానర్స్ ఫిఫ్త్ సెమిస్టర్ 100%, బిఏ హిస్టరీ థర్డ్ సెమిస్టర్ నందు హండ్రెడ్ పర్సెంట్, ఫిఫ్త్ సెమిస్టర్ నందు 100%, బీకాం కంప్యూటర్స్ హానర్స్ థర్డ్ సెమిస్టర్ నందు 100%, బీకాం కంప్యూటర్స్ హానర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ థర్డ్ సెమిస్టర్ నందు 100%, ఎకనామిక్స్ మైనర్ 100%, జువాలజీ మైనర్ 100%, ఫిజిక్స్ మైనర్ 100% ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. అన్ని గ్రూపుల యందు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మవరం అభివృద్ధి, పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ

- మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 5:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న ఇంద్రన్ నేషనల్ హమాలీ యూనియన్ కార్యాలయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సందర్శించి, అక్కడి హమాలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హమాలీలు తమ కార్యాలయానికి ఆనుకుని ఉన్న డ్రైనేజ్ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తూ, పరిసర ప్రాంతాల్లో అస్వచ్ఛత నెలకొని ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందని హరీష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను విన్న వెంటనే స్పందించిన హరీష్ బాబు మున్సిపల్ అధికారులతో తక్షణమే మాట్లాడి, హమాలీల ఆఫీస్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సూచించారు. ఆయన సూచనల మేరకు మున్సిపల్ సిబ్బంది సంఘటితంగా రంగంలోకి దిగి డ్రైనేజ్ కాలువలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి, పరిసర ప్రాంతాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో హమాలీలు హరీష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు స్పష్టం చేశారు.

## రెండు దశల్లో జనగణన.....

- డేటా సేకరణలో జాగ్రత్తగా వ్యవహరించాలి...
- అధికారులు అవగాహన పెంచుకోవాలి....
- జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి5:** భారత ప్రభుత్వం 16వ జనాభా గణన (2027) కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు అదనపు సెన్సెస్ అధికారి సి. విష్ణు చరణ్ ఆదేశించారు. గురువారం అనంతపురం జేఎన్టీయూ లో జన గణన పై గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహణ అనంతరం మూడవరోజు గురువారం సాయంత్రం తో ముగిసింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ హాజరై జరుగుతున్న శిక్షణ ను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణలో విధివిధానాలపై అధికారులు సంపూర్ణ అవగాహనతో పనిచేసి 100% శాతం అనంతపురం జనాభా గణన 2027 ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసి ఈ జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్ ( హెచ్ ఎల్ ఓ) రెండవ దశలో జనగణన జరుగుతుందన్నారు. అనంతరం డిఆర్ఓ మరియు జిల్లా సెన్సెస్ అధికారి మలోలా మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జనగణన లెక్కల సేకరణ కార్యక్రమం ఎంతో సంతృప్తిని చ్చిందన్నారు. నిష్ణాతులైన ట్రైనర్ల బృందం ఆధ్వర్యంలో అనేక విషయాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారు మండల స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బంది ఎప్పటికప్పుడు తమపై అధికారుల సూచనలను పాటించాలని అలాగే మెటీరియల్ చదివి పూర్తి అవగాహనతో ఎన్యుమ రెటర్లు, సూపర్వైజర్లకు వివరించాలని డిఆర్ఓ తెలిపారు. అనంతరం సెన్సెస్ శిక్షణ బృందం సభ్యులు జాయిన్ డైరెక్టర్ జగన్నాథ్ మజ్ హి నేతృత్వంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనగణన ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ సిపిఓ అశోక్ , డిపిఓ నాగరాజ నాయుడు, జడ్పీ సీఈవో శివశంకర్ మాస్టర్ ట్రైనర్ మోహన్ రమణా, ఎస్.ఓ గిరిధర్ , మున్సిపల్ కమిషనర్లు ,తాసిల్దార్లు, ఎంపీడీవోలు , టౌన్ ప్లానింగ్ అధికారులు, ఏఎస్ ఓ లు, అనంతపురం తాసిల్దార్ మోహన్ కుమార్, హరికుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపర్టెండెంట్ యోగేశ్వరి దేవి, డిప్యూటీ తాసిల్దార్లు కనకరాజు, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల స్మశాన వాటిక లకు స్థలం కేటాయించాలి

- శ్మాశానాలు ఏర్పాటు కోసం పోరాటాలు చేస్తాం సాకే హరి



**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం మార్చి 5:** చనిపోయిన వారిని పూడ్చడానికి శ్మాశానాలు లేకపోవడంతో పోరాటాలు చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్,పాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ప్రతి గ్రామంలోనూ శ్మాశాన వాటికలు ఏర్పాటు చేయాలని జీపు యాత్రను సాకే హరి ప్రారంభించారు. సమాజంలో అంటరానితనం,కులవ్యక్షత, దోపిడీ,పీడనలు దళిత,గిరిజనులను వెంటాడుతుంటే చస్తే పూడ్చుడానికి శ్మాశానాలు లేకపోవడంతో చాల ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో శవాలను ఇళ్ల ముందు ఉంచుకొని బాధపడిన సందర్భాలు అనేకమన్నారు.శ్మాశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని ఎన్నోదపాలుగా అధికారులు నాయకులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోవడం బాధాకరమన్నారు. శవాలను ప్రభుత్వ కార్యాలయాల ముందు ఉంచుకొని ఆందోళన చేసినప్పట్టికి స్పందించకపోవడం అన్యాయమన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్మాశాన వాటికల సాధన జీపు యాత్ర కొనసాగుతోందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంగా కలసి వచ్చి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ కళ్యాణదుర్గం ఇంచార్జ్ చెలిమప్ప,మల్లి పల్లి మధు,కంబుదూరు మండల అధ్యక్షులు కూరాకుల పల్లి గోపాల్,వంటా రెడ్డి పల్లి నాగరాజు,సిర్పి గంగప్ప,కుందుర్పి జాకీ, మారుతి ప్రసాద్, యాటకాలు తిప్పేస్వామి,ఎర్రబోరేపల్లి నరసింహులు,హరి బాబు, నాగేంద్ర,నరసింహులు,సతీష,డ్రైవర్ సురేష్,శ్రీరాములు,రామాంజనేయులు,ప్రభాకర్ దితరులు పాల్గొన్నారు.

## లిమున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్ల ను పరిష్కరించాలని ఈనెల.6.7 తేదీలలో రిలే నిరాహార దీక్షలు,!





**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 5:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, స్థానిక పట్టణ మున్సిపల్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన కార్మికులు వారి డిమాండ్లను పరిష్కారం చేయాలని, ఈనెల 6. 7. తేదీలలో, రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని స్థానిక మునిసిపల్ కమిషనర్ వెంకటరమణయ్య గారికి, పట్టణ ఒకటవ పి ఎస్ సిఐ నాగేంద్ర ప్రసాద్ గారికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏం బాబూ, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, మాట్లాడుతూ..మున్సిపల్ కార్మికుల ప్రధాన డిమాండ్, జీవో ఆర్ టి నెంబర్ 1615 ప్రకారం జీతాలు చెల్లించాలని, డి ఏ, మధ్యంతర భృతి ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ జీతాలు .. అక్రమ తొలగింపులు ఆపాలని, పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,తదితర డిమాండ్ల సాధన కోసం, రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, చేపడుతున్నామన్నారు,

ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ కన్వీనర్ పెద్దక్క, వెంకటేష్ రామకృష్ణ, పాల్గొన్నారు